హనుమాన్ నమూనా విగ్రహావిష్కరణ


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కుషాయిగూడ వాసులు

కుషాయిగూడ: కుషాయిగూడ బస్టాండ్ ఆవరణలో హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి, బజ్‌రంగ్‌దళ్ ఆధ్వర్యంలో 36 అడుగుల భారీ హనుమాన్ నమూనా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 36 అడుగుల విగ్రహ రూపకల్పన పనులు మొదలైనట్లు నిర్మాణ సమితి ప్రతినిధులు ప్రకటించారు. మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్‌గౌడ్ చక్రపాణిగౌడ్ చల్ల ప్రభాకర్, అశోక్‌చారి, హనుమంతు, ఆనంద్‌గౌడ్ వెంకులు, అనిల్ ముదిరాజ్, విజయ్, రవి పాల్గొన్నారు.

పద్మశాలి సమాజ్ అధ్యక్షుడిగా మారుతి ఏకగ్రీవం

గౌతంనగర్: సికింద్రాబాద్ నియోజకవర్గ పద్మశాలి సమాజ్ అధ్యక్షుడిగా పూల మారుతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్ జయగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్, కార్పొరేటర్లు కంది శైలజ, శ్యామల హేమ, గ్రేటర్ వారాసిగూడ పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ నరేందర్, నాయకులు రూప, గుర్రం శ్రావణ్, వీరయ్య, సంతోష్, చంద్రమౌళి, బాబురావు, మురళి తదితరులు పాల్గొన్నారు.


సత్కరిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు

మౌలిక వసతులు కల్పించాలి

గౌతంనగర్: భవానీనగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్‌లకు వినతిపత్రం అందజేశారు. ఆదివారం భవానీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాలనీలో బోర్ వాటర్‌తో పాటు తాగునీటి సమస్య, ఇతర మౌళిక వసతులు కల్పించాలన్నారు. నాయకులు మేకల రాముయాదవ్, అనిల్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

విహార యాత్రలతో విజ్ఞానం

బోడుప్పల్: విహార యాత్రలు విజ్ఞానాన్ని పెంచుతాయని విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల డైరెక్టర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల ప్రైమరీ విద్యార్థులు బీబీనగర్‌లోని బ్లూ థండర్‌లో విహార యాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిత్యం పుస్తకాలతో బిజీగా ఉండే విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఆట విడుపుగా ఉంటాయన్నారు. ప్రిన్సిపాల్ నీలిమా, వైస్ ప్రిన్సిపాల్ ఉష, ఉపాధ్యాయులు విద్యార్థులు పాలన్నారు.

హింసకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

మేడ్చల్: హింసకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని, ఐద్వా జిల్లా కార్యదర్శి వినోద అన్నారు. మేడ్చల్‌లో ఆమె ఆదివారం మాట్లాడుతూ.. సమాజంలో సగమైన మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ పని ప్రదేశాల్లో భద్రత కరువైందన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అత్యాచారాలు, అఘాయిత్యాలకు గురవుతున్నారన్నారు. రోజురోజుకు దాడులు పెరుగుతుండటంతో మహిళలు హింసకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వంలో పార్టీ ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మహిళల అన్ని అంశాలను నేరవేర్చాలని డిమాండ్ చేశారు.

మండల ఐద్వా కమిటీ..

మండల ఐద్వా అధ్యక్షులుగా గౌతమి, ప్రధాన కార్యదర్శిగా అశ్విని, కోశాధికారిగా శ్రావణి, ఉపాధ్యక్షులుగా లత, సహాయ కార్యదర్శిగా జ్యోతి, సభ్యులుగా పల్లవి, డాలి,స్వరూప, బాలమణి, భాషమ్మ, లూదియలను ఎన్నుకున్నారు.

రైల్వే వంతెన పనులు పూర్తి చేయించాలి


సంఘీభావం తెలుపుతున్న మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, డైరెక్టర్ లక్ష్మారెడ్డి

15 రోజులకు చేరిన రిలే నిరాహార దీక్షలు

ఘట్‌కేసర్: రైల్వే వంతెన పనులు పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఆదివారంతో 15 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు వీరేశ్ గుప్తా, చంద్రశేఖర్‌గుప్తా, సుధాకర్‌గుప్తా, చంద్రశేఖర్‌గౌడ్, విశ్రాంత హెచ్‌ఎం. మారయ్యగుప్తా సంఘీభావం ప్రకటించారు. అనంతరం దీక్షలు చేపట్టిన వారికి నిమ్మరసం అందజేసి విరమింపజేశారు. శ్రీనివాస్‌రెడ్డి, నజీర్ ఇతర నేతలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలి


దివ్యాంగుల పరికరాన్ని పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి

అంబర్‌పేట: దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ అండగా నిలబడాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్య కిషన్‌రెడ్డి అన్నారు. అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ చేయూతతో ఆదివారం దివ్యాంగులకు సహాయ పరికరాలు, ఉపకరణల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎస్.గౌతమ్‌రావు, కార్పొరేటర్లు కన్నె ఉమారమేశ్‌యాదవ్, వై.అమృత, నాయకులు కృష్ణగౌడ్, అజయ్ కుమార్, వనం రమేశ్, భూషన్‌చారి, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

అల్వాల్: ఓల్డ్ అల్వాల్‌లోని బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఆదివారం ఉదయం ప్రత్యేకహోమం, మహా పూర్ణాహుతి అనంతరం ఆలయ కోనేటిలో చక్రస్నానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు


పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ చక్రపాణి


ఆలస్యంగా వచ్చిన అభ్యర్థిని అనుమతించని కానిస్టేబుల్

రామంతాపూర్: పరిధిలో గ్రూప్-2 పరీక్షల కోసం ఏర్పాటు చేసిన 7 కేంద్రాల్లో ఆదివారం గ్రూప్-2 పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి. ప్రిన్స్‌స్టన్ పీజీ కళాశాల కేంద్రంలో 984 మంది విద్యార్థులకు 295 మంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కేంద్రంలో 468కి 134 మంది హాజరయ్యారు. మెగా జూనియర్ కళాశాలలో 360 మందికి 103 మంది, వాగ్దేవి డిగ్రీ కాలేజీలో 284కి 124 మంది, ప్రిన్సిస్టన్ డిగ్రీ కళాశాలలో 336 మందికి 105 మంది, క్రాంతి డిగ్రీ కళాశాలలో 350 మందికి 118 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. మెగా మహిళా డిగ్రీ కళాశాలలో 384 మందికి గాను 135 మంది హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, సాయంత్రం 3 గంటల నుంచి 5.30 వరకు నిర్వహించిన రెండో సెషన్ పరీక్షలకు నిమిషం ఆలస్యమైన అనుమతించకపోవడంతో అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు.

బయోమెట్రిక్ పరిశీలన..

అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపుకార్డు బయోమెట్రిక్‌లను పరిశీలించిన అనంతరం అధికారులు పరీక్షా కేంద్రాల్లో అనుమతినిచ్చారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లు, ఆభరణాలు, షూస్, బ్యాగులను అనుమతించలేదు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్..

రామంతాపూర్‌లో గ్రూప్-2 పరీక్షల కోసం ఏర్పాటు చేసిన 7 పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్‌ను విధించి భారీ కేడ్లను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ షాప్‌లను మూసి వేయించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఆలస్యంగా వచ్చిన వారికి అనుమతి నిరాకరణ..

ఇందిరానగర్ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో గ్రూప్-2 పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా వచ్చిన ఓ మహిళను అధికారులు పరీక్షా కేంద్రంలోకి అనుమతించకపోవడంతో ఆమె తిరిగి వెళ్లి పోయింది.

నియామకం

ఉప్పల్: మహరాష్ట్రలోని పూణేలో జరిగిన జాతీయ నాయకుల ప్రధాన సభలో క్రైస్తవ నాయకుల కన్సార్షియం ఇండియా జాతీయ అధ్యక్షుడిగా బిషప్ విల్సన్ సింగం ఎన్నికయ్యారు. వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన క్రైస్తవ నాయకుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగినట్లు వివరించారు. సహకరించిన క్రైస్తవ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వధూవరుల పరిచయ వేదిక

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌లో భవానీ వివాహ వేదిక ఆధ్వర్యంలో పరిచయ పుస్తకం ఆవిష్కరించారు. ఆదివారం మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు సమక్షంలో సమావేశం నిర్వహించి, కాపు కులస్తుల వవరులకు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 300 మందికి పైగా హాజరైనట్లు తెలిపారు. కమలానగర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, బిల్డర్ సోమేశ్వరరెడ్డి, యోగా నిర్వాహకులు ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

కుషాయిగూడ: ఓ బాలిక అదృశ్యమైన ఘటన ఆదివారం చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన ఓ కుటుంబం బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి చర్లపల్లి భరత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. గత నెల 25న వారి కుమార్తె కనిపించకుండా పోయింది. దీంతో చుట్టుపక్కల మొత్తం వెతకగా.. ఫలితం లేకుండా పోయింది. దీంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మల్లాపూర్: నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ సావర్కర్ నగర్, బాబానగర్ బస్తీని సందర్శించారు. ఆదివారం కాలనీలో తాగునీటి సమస్యలు, రహదారి మరమ్మతులు, పలు సమస్యల పరిష్కారానికి అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జలమండలి మేనేజర్ మహ్మద్ సిరాజ్, స్థానికులు కృష్ణారెడ్డి, బండారి రఘు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, సునీల్‌రెడ్డి, ఖాన్, ప్రవీణ్‌చారి, క్రాంతికుమార్, భరతం తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో బీజేపీ బలోపేతానికి కృషి

అంబర్‌పేట: బీజేపీని క్షేత్రస్థాయిలో పటిష్ట పరిచేందుకు ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని సెంట్రల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు గౌతమ్‌రావు కోరారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో బాగ్‌అంబర్‌పేట డివిజన్ 15వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్.వెంకటరమణకు ఆదివారం ఆయన నియామక పత్రం అందజేశారు. డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన ఓబీసీ మోర్చా రాష్ట అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ ఆయనను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, చూక్కజగన్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

అంబర్‌పేట: అనారోగ్యంతో మృతి చెందిన దివ్యాంగుడి కుటుంబానికి దివ్యాంగుల సంఘం చేయూతనిచ్చింది. ఇటీవల అంబర్‌పేట మున్సిపల్ కాలనీకి చెందిన ఏనుగుల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. ఎన్‌పీఆర్‌పీ జాతీయ అధ్యక్షుడు మంద భిక్షపతియాదవ్ ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారికి ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల శామ్యూల్

బోడుప్పల్: సమాజంలో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు. బోడుప్పల్ శుభోదయ కాలనీలోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ పాఠశాలలో ఆదివారం ఎంఎస్‌రెడ్డి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం వైద్య, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వారికి వివరించారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, పాఠశాల టెక్నికల్ డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ కౌశిక్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ సరిత విలియమ్స్, నీలిమాదేవి పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి



రామంతాపూర్: భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం రామంతాపూర్ ప్రధాన రహదారిలోని పటేల్ విగ్రహానికి కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకట్‌రావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ సంస్థానంతో పాటు మరో 5.30కిపైగా సంస్థానాలను విలీనం చేసిన ఘనత ఉక్కుమనిషి పటేల్‌కే దక్కుతుందన్నారు. సీనియర్ బీజేపీ నేతలు ముత్తినేని జగదీష్, రేవు నరసింహ, సంజయ్‌పటేల్, ఎల్లాచారి, ప్రవీణ్, దయానంద్‌రెడ్డి, నారాయణదాస్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ



మేడ్చల్: పట్టణంలోని కేఎల్‌ఆర్ వెంచర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు తైక్వాండో బెల్టులు ప్రదానం చేశారు. కేఎల్‌ఆర్ కాలనీ అధ్యక్షుడు నరేందర్ ఆదివారం హాజరై శిక్షణ పొందిన విద్యార్థులకు తైక్వాండో బెల్టులను అందజేశారు. తైక్వాండోలో శిక్షణ పొందిన 100 మంది విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చి తాము నేర్చుకున్న విద్యను ప్రదర్శించారు.

వ్యాయామంతో ఆరోగ్యకరమైన జీవనం


జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

కీసర: ప్రతిరోజూ వ్యాయామం చేసిన వారు ఆరోగ్యకరమైన జీవనం గడుపుతారని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి నాగారం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'అభి ఫిట్నెస్ స్టూడియో జిమ్'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మనిషి తన జీవితంలో ప్రతిరోజు వ్యాయామం ఒక భాగం చేసుకోవాలని అప్పుడే ఎలాంటి రోగాలు రావని చెప్పారు. కొద్దిసేపు మల్లారెడ్డి జిమ్‌లో వ్యాయామం చేసి అందరిని ఉత్సాహపరిచారు. మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

'కేంద్రం ప్రభుత్వ కంపెనీలను విస్మరిస్తోంది'


టీయూసీఐ ముగింపు సభలో మాట్లాడుతున్న జాతీయ కార్యదర్శి రాజేష్ కన్నా

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని టీయూసీఐ జాతీయ కార్యదర్శి దొంతి రాజేష్ కన్నా విమర్శించారు. బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో మూడు రోజుల పాటు జరిగిన టీయూసీఐ మహాసభలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా దొంతి రాజేష్‌కన్నా మాట్లాడుతూ.. కార్పొరేట్ కంపెనీలకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వ కంపెనీలను కేంద్రం విస్మరిస్తోందని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం రూపొందించడం అత్యంత బాధాకరమని అన్నారు. కార్మిక వర్గాలను సమైక్య పరిచి పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

◆ టీయూసీఐ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రెడ్డి కె థాజత్ మాట్లాడుతూ... కార్మికులు అంతర్జాతీయంగా పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులను నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. పనిగంటలు, యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, కనీస వేతనాల చట్టం, భద్రత హక్కులు, ఫ్యాక్టరీ చట్టాలను నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.

◆ మళ్లీ హక్కులను సాధించేకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చార్లెస్ జార్జ్, కార్యదర్శులు బన్‌సోడే, మారీదు ప్రసాద్ బాబు, బుద్రి ప్రసాద్ మిశ్రా, కోశాధికారి టీబీ మినీ, రాకేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 25 మందితో కేంద్ర కమిటీ, 21మందితో జనరల్ కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పోచమ్మ ఆలయ వార్షికోత్సవం


ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్: నగర పాలక సంస్థ పరిధిలోని 21వ డివిజన్‌లో ఈస్ట్ బాలాజీహిల్స్ కాలనీలోని శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయం 5వ వార్షికోత్సవ వేడుకలకు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయాలు ప్రశాంతతకు నిలయాలుగా ఉండాలని సూచించారు. కార్పొరేటర్లు పోగుల నర్సింహారెడ్డి, సుమన్‌నాయక్, కొత్త చందర్‌గౌడ్, బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, కో – ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


మాజీ మంత్రి కేటీఆర్‌తో వెంకటేష్‌గౌడ్

అల్వాల్: రాష్ట్రంలోని అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అల్వాల్ అవుట్ సోర్సింగ్ సంఘం అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్ ఆదివారం మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి కార్పొరేషన్ ద్వారా జీతాలు చెల్లించాలని ప్రభుత్వానికి తెలియజేయాలని ఆయన కోరారు.

కాలనీ వెల్ఫేర్ అధ్యక్షుడిగా పరమేష్‌రెడ్డి


పరమేష్‌రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ మల్లికార్జుననగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎనుముల పరమేష్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీ అసోసియేషన్ ఇంటి ఓనర్స్ ఏకగ్రీవంగా తీర్మానించారు. రవీంద్రసాగర్, ధనుంజయ, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సోమయ్య, వెంకటేష్, శివ, రమేష్, ఎలక్షన్ కమిటీ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన




ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శివ సంకల్ప స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ


పద్మారెడ్డిని పరామర్శిస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్

బోడుప్పల్: ఇటీవల ఆకృతి టౌన్‌షిప్‌లో జరిగిన లిఫ్ట్ ప్రమాదంలో గాయపడిన బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డిని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పరామర్శించారు. ఆదివారం ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్తూ.. ఎన్ఐఎన్ కాలనీలో ఆయన నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్లు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

సేవా భావంతో వైద్యం


మహిళలకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శైలజ

అంబర్‌పేట: సేవా భావంతో పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని సాయిదత్త ఆస్పత్రి అధినేత డా. ధనుంజయ్ అన్నారు. ఆదివారం మల్లికార్జుననగర్‌లోని ఆసుప్రతి ఆవరణలో మహిళలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కుమార్, కె.శైలజ, ఆస్పత్రి కో–ఆర్డినేటర్ బోనం వీరబాబు పాల్గొన్నారు.

జీనోమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్లినిక్ ప్రారంభం

మేడిపల్లి : 'జీనోమ్ ఫౌండేషన్ వైద్య వెల్‌నెస్ క్లినిక్'ను చెంగిచెర్ల రోడ్డు, మేడిపల్లిలో ప్రారంభించారు. జీనోమ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గాంధీ.పి.సి.ఖాజా ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు డా. లాల్‌జీసింగ్‌కు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ వైద్య విధానంలో ఆయుర్వేదం, అల్లోపతి, నేచురోపతి, హోమియోపతి వంటి వాటిని సమన్వయ పరుస్తుందన్నారు. డాక్టర్ వీఆర్.రావు, తంగరాజ్, సంధ్య, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.